# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## 3 గంటల కరెంటుతో ఆగమైతం..



**గూడూరు :** తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడిస్తున్న 24 గంటల కరంట్‌తో పంటలకు నీళ్లు పెట్టి, వేరే పని కూడా చేసుకుంటున్నం. పొలానికి, చెల్కకు నీళ్లు పారినంక తృప్తిగా ఇంటికెళ్లి ఇంత బువ్వతిని హాయిగా ఉంటున్నం. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సాగు నీళ్లకు గోస పడ్డం. మోటర్ పెట్టేందుకు బావుల కాడికిపోతే నీళ్లం దక ఇంటింటికీ తిరిగి పేడ తీసుకొని వచ్చి మోటర్లకు లెవల్ పోయాల్సి వచ్చేది. రాత్రనకా, పగలనకా ఇదే పని ఉండేది. తెలంగాణ వచ్చిన తర్వాత పక్కనే ఉన్న ఎస్సారెస్పీ డీబీఎం 40 కాల్వలో నీళ్లు వస్తుండడంతో బావుల్లో నీరు పుష్కలంగా ఉంది. కరెంటు కూడా 24 గంటలు ఉండడంతో మాకు వీలున్నప్పుడు మోటార్ వేసుకుని నీళ్లు పెట్టుకుంటున్నం. ఇప్పుడు వ్యవసాయం హాయిగా సాగుతున్నది. 3 గంటల కరెంట్‌తో ఆగమైతం.

– భూక్యా రాంధన్, రైతు, సూర్యతండా

## మళ్లీ కటిక చీకట్లు చూడాల్సిందే..



**మహబూబాబాద్ రూరల్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు మేలు జరగలె. కరెంటు కోతలు, పంట పెట్టుబడికి ఇబ్బందిపడ్డం. ఇప్పుడేమో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తమంటుంది. చాలీ చాలని కరెంట్‌తో మళ్లీ ఇబ్బందులు పడాల్నా. సగం పొలాలు కరెంట్ కోతలతో ఎండిపోతాయి. ఓట్ల కోసమే ఆ పార్టీ రాజకీయాలు చేస్తున్నది. వాళ్లు అధికారంలోకి వస్తే మళ్ల కటిక చీకట్లు చూడాల్సిందే. కాంగ్రెస్ పార్టీ ఒక్క పథకం కూడా పేదల కోసం తేకపోగా, ప్రజలను కష్టపెట్టే విధానాలు అమలు చేస్తది. సీఎం కేసీఆర్ రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను తెచ్చి అభివృద్ధి చేసింది. రైతులు ఆలోచన చేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి.

– బాదావత్ కృష్ణ రైతు, సంద్రాళ్లగూడెం

## కాంగ్రెసోళ్లను నమ్మొద్దు



**డోర్నకల్ :** అసలు కాంగ్రెసోళ్లు మతి ఉండే మాట్లాడు తున్నారా? వ్యవసాయం గురించి రేవంత్‌రెడ్డికి ఏం ఎరుక? ఆయనకు కరెంటు పిచ్చి పట్టింది. రైతులకు 3 గంటల కరెంట్ ఇస్తే ఒక్క మడైనా తడుస్తదా? 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటే ఖర్చు ఎవరు భరిస్తరు. మూడు గంటల కరెంట్ పగలు ఇస్తరా? రాత్రి ఇస్తరా ? చెప్ప కుండా రైతులను ఆగం చేస్తున్నరు. 10 హెచ్‌పీ మోటర్లతో మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి మళ్లీ గోస పడుతరు. రాత్రి కరెంటు ఇవ్వడంతో చాలా మంది రైతులు బా వుల కాడికి పోయి పాములు, తేళ్లు కుట్టి చనిపోలేదా? కాంగ్రెస్ పాలనలో ఇవన్నీ మనం చూడ లేదా? సీఎం కేసీఆర్ రైతుల పాలిట దేవుడు. 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడంతో బంగారు పంటలు పండిస్తున్నం. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయం.

– కోలేటి ప్రభాకర్, బూర్గుపాడు

## కేసీఆర్ ఉంటనే రైతులకు మంచి జరుగుతది..



**గార్ల :** కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేక రైతులు, వ్యవసాయం గురించి ఆలో చన లేని మాటలు మాట్లాడుతున్నరు. ఓట్ల కోసం నోటికొచ్చిన హామీలు ఇస్తు న్నరు. రైతుకు 3 గంటల కరెంట్ ఎట్ల సరిపోతుంది. చిన్న, సన్న కారు రైతులు 3 గంటల కరెంట్‌తో వ్యవసాయం ఎట్లా చేస్తరో రేవంత్‌రెడ్డి చెప్పాలె. రైతు లను నిండా ముంచి, మంచి పంటలు పండే భూములను బీళ్లుగా మార్చే కుట్రలు చేస్తున్నరు. కాంగ్రెస్ పార్టీని తెలంగాణ నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరనే ఉన్న యి. మళ్లీ కేసీఆర్ ముఖ్య మంత్రి కాబోతున్నారు.

– ఆగాల సాయికుమార్, రైతు, గార్ల

## నాటి రోజులు తలుసుకుంటే భయమైతది..



కేసముద్రం : నాటి కాంగ్రెస్ రోజు లను తలుసుకుంటే భయమై తది. 10 ఏండ్ల కిందట కాం గ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రాత్రి పూట కరెంట్‌కు నా పెద్ద కొడు కు ఐలయ్య బలైయిం డు. మ క్కజొన్నకు నీళ్లు పెట్టేందుకు వెళ్లి కరెంట్ షాక్‌తో చనిపో యిండు. నాడు కాంగ్రెస్ ప్ర భుత్వం పొద్దటి పూట కరెం టు ఇస్తే నా కొడుకు చనిపో యేవాడు కాదు. కొడుకు చని పోయి నా కుటుంబం రోడ్డున పడ్డా నాటి ప్రభుత్వం ఆదుకో లేదు. స్థానికు కాంగ్రెస్ నాయ కులు మమ్మల్ని పట్టించుకోలె. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ పాలనలో మా బతు కులు మారినయి. 24గంటల కరెంట్‌తో పొద్దుందాకనే పొ లాలకు నీళ్లు పెట్టుకుంటున్నరు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 3 గంటల కరెంట్ ఇస్తే రైతులకు కష్టాలే. 3 గంటల కరెంట్‌తో రైతులందరూ ఒకేసారి మో టర్లు పెడితే లోడ్ పడి ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయే ప్రమాదం ఉంది. కాంగ్రెసో ళ్లను నమ్మొద్దు. మనకు అండగా ఉంటున్న కేసీఆర్ సార్‌నే గెలిపించాలి.

– రాజబోయిన చంద్రయ్య, ఉప్పరపల్లి



## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కదా?

గూడూరు : తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణితోనే మా భూములకు రక్షణ, మాకు ధైర్యం వచ్చింది. కాంగ్రెసోళ్లు ఇప్పుడు వచ్చి ధరణిని తీసేస్తమంటే రైతులు తిరుగబడుతరు. అయినా వాళ్లు అధికారంలోకి వస్తే కదా.. ధరణిని బంగాళా ఖాతంలో కలిపేది. వాళ్లకు అంత సీన్ లేదు. పంట పెట్టుబడిగా రైతుబంధు, రుణమాఫీ, రైతు చనిపోతే రైతుబీమా, 24గంటల కరంట్, గ్రామాల్లోనే కొను గోలు కేంద్రాలు ఏర్పాటు, ధరణితో భూములకు రక్షణ కల్పించిన సీఎం కేసీ ఆర్‌ను ఎన్నటికీ మరువం. అసలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే చాన్స్ లేదు. రైతులంతా వాళ్లనే బంగాళాఖాతంలో కలిపే రోజులు వచ్చాయి. నిత్యం మా గురించే ఆలోచిస్తూ సేవ చేసిన నాయకుడు కేసీఆర్‌నే మళ్లీ ఎన్నుకుంటం.

– వీరటి శ్రీనివాస్ , రైతు గుండెంగ

## ధరణితో రైతులకు మేలు..



ఇనుగుర్తి : తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణితో రైతులకు ఎంతో మే లు జరుగుతున్నది. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తే ఎనుకటి పైరవీల రాజ్యం ఏలుతంది.దీంతో దళారుల ప్రమే యం పెరిగి రైతుల భూములను గోల్ మాల్ చేసే రోజులొస్తయి. కాంగ్రెస్ వాళ్లు మళ్లీ రైతుల మధ్య గొడవలు పెంచే ప్రయత్నం చేస్తున్నది. పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తే మళ్లీ రైతులకు గోస మొదలైనట్లే. పట్టాదారు కాలమ్‌లో తిరిగి అనుభవదారు, మాన్యం దారు కాలమ్‌లు పుట్టి నిజమైన పట్టాదారులకు తిప్పలొస్తయి. నెలల తరబడి అధికారులు, లీడర్ల చుట్టూ తిరిగే రోజులు మళ్లీ తెస్తామని కాంగ్రెస్ చెబుతున్నది. ఏది ఏమైనా ఇప్పుడున్న ధరణి వ్యవస్థ మంచి గున్నది. ముఖ్యమంత్రిగా కేసీఆరే ఉండాలి

– మద్దెల రాములు, రైతు, ఇనుగుర్తి



## మళ్లీ దోచుకోవాలనుకుంటున్నరు..

కేసముద్రం :కాంగ్రెస్ పాలనలో బ్యాంకు రుణాలు, ఇతర అవస రాల కోసం రైతులు పహణీలు తీసుకోవాలంటే డబ్బులు ఇవ్వాల్సి ఉండేది. భూములు కొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే నెలల తరబడి కార్యాలయాల చుటూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. భూ సమస్యలను పరిష్కారం కావాలంటే అన్ని పనులు వదులుకొని రెవెన్యూ అధికారుల సుట్టూ చెప్పులరిగేలా తిరిగేవాళ్లం. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఇబ్బందులను తీర్చడానికి ధరణిని తీసుకొచ్చారు. భూమి కొనుగోలు చేస్తే 15నిమిషాల్లో తహసీల్దార్ కార్యాలయంలోనే రిజిస్ట్రేషన్ అవుతుంది. ధరణితో మా భూములకు రక్షణ దొరికింది. రైతు వేలి ముద్రలు పెడితేనే రికార్డుల్లో నుంచి భూమి మారుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ధరణి తీసేస్తే ఇబ్బందులు తప్పవు. ధరలు పెరి గినందున భూములను కాపాడుకోవడం ఇబ్బంది అవుతుంది. ధరణి కొనసాగాలంటే సీఎం కేసీఆరే అధికారంలోకి రావాలి.

– నాగెల్లి రాంబాబు, కోరుకొండపల్లి

## ధరణి పోతే రైతుల బతుకు ఆగమే..



గార్ల : ధరణి పోర్టల్ పోతే రైతుల బతుకు ఆగ మే. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న భూమాత వస్తే పటేల్, పట్వారీ వ్యవ స్థలు పుట్టుకొచ్చి దళా రులు బాగుపడుతారు. భూ సమస్యల పరిష్కారం కోసం మళ్లీ అధికారుల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వస్తది. సీఎం కేసీఆర్ ఎంతో ఆలోచించి ధరణిని తీసుకొచ్చి రైతు లకు భూమిపై హక్కులు కల్పించారు. భూములకు రక్షణ కల్పించారు. ఇప్పు డు ఏ లొల్లి లేకుండా రైతు లు కంటి నిండ నిద్ర పోతున్నరు. ధరణి తీసేయాలన్న కాంగ్రెసోళ్లకు రైతులెవరూ ఓటు వేయొద్దు. కేసీఆర్ సారే మళ్లీ సీఎం కావాలి.

– లక్ష్మిశెట్టి శ్రీనాథ్, రైతు, గార్ల